ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 5 సంపుటి : 01 - సంచిక 162 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 14- 9 - 2024 వెల - 2
Digital Edition



## 18న ఏపీ క్యాబినెట్ భేటీ.. కీలక అంశాలపై చర్చ..!

ఈ నెల 18న ఏపీ క్యాబినెట్ సమావేశం జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలోని ఒకటో నెంబర్ బ్లాక్ లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఇక ఈ సమావేశంలో వరద నష్టం, బుడమేరు పటిష్టత, ఆపరేషన్ బుడమేరు సహా సీఆర్డీయే పరిధిలో నిర్మాణాలు, కొత్త మద్యం పాలసీపై ప్రధానంగా చర్చించనుంది.

ఈ నెల 18వ తేదీన ఉదయం 11 గంటలకు మంత్రివర్గం సమావేశం కానుంది. ప్రధానంగా వరద పరిస్థితులు, వరద బాధితులకు సాయం, వరదల వల్ల కలిగిన నష్టంపై కేబినెట్ లో చర్చించనున్నారు. ఇక భవిష్యత్తులో వరదలు వచ్చినా బుడమేరు కారణంగా ఎలాంటి ప్రమాదం, నష్టం జరక్కుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, బుడమేరును ఏ విధంగా పటిష్టం చేయాలి అన్న అంశాలపై ప్రధానంగా కేబినెట్ లో చర్చించే అవకాశం ఉంది. ఎప్పుడు వరదలు వచ్చినా విజయవాడకు ఎలాంటి నష్టం జరగకుండా, పంట నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా డిస్కస్ చేయనున్నారు. అలాగే వరద బాధితులను ఏ విధంగా ఆదుకోవాలి అన్నదానిపై కేబినెట్ లో చర్చించే ఛాన్స్ ఉంది.

రైతాంగానికి జరిగిన నష్టం, వారికి అందించాల్సిన సాయం తదితర అంశాలపైన మంత్రివర్గంలో చర్చించే అవకాశం ఉందని సమాచారం. ఈ అంశాలన్నింటిపై కేబినెట్ లో సమగ్రంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు సీఎం చంద్రబాబు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, వరద సాయం విషయంలో ఏ విధంగా ముందుకెళ్లాలి అన్నదానిపై కేబినెట్ లో చర్చించనున్నారు. సీఆర్డీఏయే పరిధిలో నిర్మాణాలు, కొత్త మద్యం పాలసీ అంశాలపైనా ఏపీ కేబినెట్ లో డిస్కస్ చేయనున్నారు.

## పిఠాపురంలో మాజీ సీఎం, వైయస్ జగన్ పర్యటన



**ఏలేరు వరద ఉధృతితో అతలాకుతలమైన గ్రామాల సందర్శన. మాధవపురం, యు.కొత్తపల్లి మండలం నాగులపల్లి, రమణక్కపేటలో పర్యటించిన వైయస్ జగన్, వరద బాధితులని పరామర్శించి నష్టంపై ఆరా**

ఏలూరు సెప్టెంబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్):
ఏలేరు రిజర్వాయర్ దగ్గర పరిస్థితి చూస్తే, విజయవాడ గుర్తుకొస్తోంది.
ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేయలేదు. తుపాన్‌పై ముందే సమాచారం ఉన్నా, ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం రివ్యూ నిర్వహించలేదు.
కలెక్టర్లతో మాట్లాడలేదు. ప్రత్యేక అధికారులను జిల్లాలకు పంపించాలి.

-మిగతా2లో

## ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు.. సీతారాం ఏచూరికి నివాళి అర్పించిన సీఎం



ఢిల్లీ : సీఎం చంద్రబాబు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన వెంటనే ఆయనకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన నేరుగా సీతారాం ఏచూరి నివాసానికి బయలుదేరారు. ఏచూరి పార్థివ దేహానికి సీఎంతోపాటు కేంద్రమంత్రి రామ్మో హన్ నాయుడు,అప్పల నాయుడు, కృష్ణ ప్రసాద్,మాజీ ఎంపీలు కంభంపాటి రామ్మో హన్ రావు, రవీంద్ర కుమార్ శ్రద్ధాంజలి ఘటించారు.

**జేఎన్‌యూలో..**

ఎయిమ్స్ ఆసుపత్రి నుంచి సీతారాం ఏచూరి మృతదేహాన్ని ఇవాళ సాయంత్రం జేఎన్‌యూకు తీసుకువెళ్లారు. అక్కడ ఏచూ రి భౌతికకాయానికి అధ్యాపకులు, వి ద్యార్థు లు నివాళి అర్పించారు. లాల్ సలాం అంటూ నినాదాలు చేస్తూ తమ అభిమాన కమ్యూనిస్టు యోధుడికి పుష్పాం జలి ఘటించారు. జేఎన్‌యూఎస్‌యూ మాజీ అధ్యక్షుడు కన్హయ్య, సీపీఎం అగ్రనేతలు బృందా కారాట్, ఎంఏ బేబీ, అశోక్ ధావ్లే, విజయ రాఘవన్, రాజ్యసభ ఎంపీ వాసు దేవన్ తదితరులు నివాళి అర్పిం చారు. అనంతరం వసంత్ కుంజ్‌లోని ఏచూరి నివాసానికి తరలించారు. రేపు ఉదయం 8గం.లకు ఏచూరి పార్థీవదేహాన్ని పార్టీ కేంద్ర కార్యాలయం ఏకేజీ భవన్‌కు తరలిం చనున్నారు. ఉదయం 10గం.ల వరకు పార్టీ అగ్రనేతలు, విదేశీ ప్రతినిధులు, వివిధ పార్టీ ల నేతలు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తది తరుల సందర్శనార్థం, ఉదయం 11గం.ల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తల కోసం అక్కడే ఉంచుతారు. సాయంత్రం 4 గం.లకు భౌతికకాయాన్ని ఏకేజీ భవన్ నుంచి ఎయిమ్స్ ఆసుపత్రికి తరలిస్తారు.




ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొని అక్కడే చిక్కుకున్న బోట్ల తొలగింపు ప్రక్రియ నాలుగో రోజూ కొనసాగుతోంది. రెండు రోజులుగా శ్రమించి ఒక బోటును రెండు భాగాలుగా కోసి వేరు చేశారు డైవింగ్ టీమ్ సభ్యులు. ఇవాళ మరో భారీ బోటును బయటకు తీయనున్నారు. గతంలో గోదావరిలో కచ్చులూరు దగ్గర మునిగిపోయిన బోటును బయటకు తీసిన టీమ్ ను రంగంలోకి దింపనున్నారు అధికారులు. వీరి సాయంతో మిగిలిన మూడు బోట్లను కట్ చేసి బయటకు తీయబోతున్నారు అధికారులు.

గేట్ల వద్ద చిక్కుకున్న భారీ పడవలను క్రేన్లతో తీసేందుకు ప్రయత్నించినా రాకపోవడంతో అండర్ వాటర్ ఆపరేషన్ ద్వారా బోట్లను ముక్కలు చేసి తొలగిస్తున్నారు. మొన్న భారీ క్రేన్లతో బోట్లను వెలికితీసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. ఒక్కో బోటు 40 టన్నుల బరువు ఉండటంతో అది సాధ్యం కాలేదు. దీంతో నది లోపలికి దిగి పడవలను గ్యాస్ కట్టర్లతో ముక్కలు చేసే డైవింగ్ టీమ్ లను రంగంలోకి దించారు అధికారులు.

ప్రకాశం బ్యారేజీ గేట్ల దగ్గర చిక్కుకున్న బోట్లను తీయడానికి చాలా క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. సాధారణంగా బోట్లు చెక్కతో తయారు చేసి ఉంటాయి. చెక్కతో చేసిన బోటు ఎంత పెద్దగా ఉన్నా సులభంగా కట్ చేసి బయటకు తీసే పరిస్థితి ఉంటుంది. కానీ, ప్రకాశం బ్యారేజీ గేట్ల దగ్గర చిక్కుకున్న బోట్లు పూర్తిగా ఇనుముతో చేసున్నాయి. బోటు ఖాళీగా ఉంటేనే దాదాపు 40 నుంచి 50 టన్నుల బరువు ఉంటుంది. ఇప్పుడు నీటిలో మునిగిపోవడంతో వాటి బరువు మరింత పెరిగి బయటకు తీయడం కష్టతరంగా మారిందని అధికారులు అంటున్నారు.నదిలో బోట్ల తొలగింపు ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. పలు రకాల టెక్నాలజీలు వినియోగించి బోట్లను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు అధికారులు. మొదట భారీ క్రేన్ల సాయంతో బోట్లను పైకి లేపి బయటకు తీయాలని ప్రయత్నించారు. అయితే ఆ ప్లాన్ ఫెయిల్ అయ్యింది. దీంతో మరో ప్లాన్ అమలు చేస్తున్నారు. బోట్లను ముక్కలుగా కట్ చేసి వెలికితీసే పనులు ప్రారంభించారు. బోటును రెండు ముక్కలు చేశాక ఒక ముక్కను తాడు సాయంతో బయటకు లాగుతారు.

మరో ముక్కను బోటుకు కట్టేసి దాన్ని కూడా బయటకు లాగే ప్రయత్నం చేస్తారు. దీనికి సంబంధించి మొత్తం 7 బోట్లను అధికారులు ప్రకాశం బ్యారేజీలోకి దించారు. ముక్కలైన పడవ బరువును బట్టి బోట్లకు కట్టేసి బయటకు లాగే ప్రయత్నం చేస్తున్నారు. బోటును రెండువైపుల కట్ చేశాక బయటకు తీసి కింద భాగాన్ని కూడా గ్యాస్ కట్టర్ తో కట్ చేయనున్నారు. ఆ తర్వాత ముక్కలను లాకెళ్లే ప్రయత్నం చేస్తారు.

## టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వైసీపీ నేతలకు బిగ్ రిలీఫ్..!

టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నేతలకు ఊరట లభించింది. ఈ కేసులో వైసీపీ నేతలు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై ఇవాళ విచారించిన సుప్రీంకోర్టు.. దేవినేని అవినాశ్, జోగి రమేశ్ లకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించింది. అలాగే అవినాశ్, జోగి రమేశ్ లు తమ పాస్ పోర్టులను 48 గంటల్లోగా హైకోర్టుకు అప్పగించాలని ఆదేశించింది. ఇద్దరూ విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు సూచించింది.

టీడీపీ ఆఫీస్, చంద్రబాబు నివాసంపై దాడి కేసులో దేవినేని అవినాశ్, జోగి రమేశ్ లకు సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పించింది. ఈ కేసులో కీలక ఆదేశాలు జారీ చేసింది న్యాయస్థానం. రెండు కేసుల్లో నిందితులుగా ఉన్న వారంతా కూడా తమ పాస్ పోర్టులను వెంటనే దర్యాప్తు అధికారికి అప్పగించాలని ఆదేశించింది. ముందస్తు బెయిల్ కోసం దేవినేని అవినాశ్, జోగి రమేశ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పాస్ పోర్టులు సరెండర్ చేయాలని కోర్టు ఆదేశించింది కనుక ఎటువంటి అరెస్టులు ఉండే అవకాశం లేదని తెలుస్తోంది.

-మిగతా2లో





## జైలు నుంచి బయటకి వచ్చిన సీఎం కేజ్రీవాల్..



లిక్కర్ కేసులో అరెస్టయిన సీఎం కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేజ్రీవాల్ జెలు నుంచి విడుదలయ్యారు. దాదాపు ఆరు నెలల పాటు జైలు జీవితం గడిపిన ఆయన ఎట్టకేలకు బయటికొచ్చేశారు. ఆయనకు స్వాగతం పలికేందుకు తీహార్ జైలకు ఆప్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బయటకి వచ్చిన అనంతరం కేజ్రీవాల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. " ఈ రోజు నేను జైలు నుంచి బయటకు వచ్చేశాను. నా ధైర్యం 100 రేట్లు పెరిగింది. జైలు గోడలు కేజ్రీవాల్ ధైర్యాన్ని బలహీనంగా చేయలేవు. సరైన మార్గంలో ముందుకు నడిపించడం కొనసాగించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తాను. దేశాన్ని అస్థిరపరిచేందుకు, ప్రజల మధ్య విభజన సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న అన్ని శక్తులపై నా పోరాటం కొనసాగిస్తాను. నా జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. ప్రతి దశలో దేవుడు నాకు అండగా ఉన్నాడు. నేను నిజాయతిపరుడిని కాబట్టే ఈసారి కూడా దేవుడే నన్ను ఆదుకున్నాడు " అని కేజ్రీవాల్ అన్నారు. ఈ ఏడాది మార్చి 21న కేజ్రీవాల్‌ను లిక్కర్ పాలసీకి సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లోనే ఉంటున్నారు.

## తెలంగాణలో వరద నష్టం 10, 320 కోట్లు

భారీ వర్షాలు, వరదలతో తెలంగాణలో చాలా నష్టం వచ్చిందని...వెంటనే సహాయం అందించాలని కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విజ్ఞప్తి చేశారు. సమగ్ర అంచనాల ప్రకార మొత్తం వరద నష్టం 10, 320 కోట్లు అని స్పష్టం చేశారు.

తెలంగాణల వరద నష్టం నివారణ చర్యలు వెంటనే తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నారు. కేంద్రం సహాయం చేయాలని కోరుతున్నారు. అన్ని శాఖల నుంచి అందిచ సాచారం మేరకు నష్టం అంచనా 10, 320 కోట్లు ఉందని తెలిపారు. ఈరోజు హైదరాబాద్‌లో ఢిల్లీ నుంచి వచ్చిన కేద్ర అధికారుల బృందాలతో సమావేశమయ్యారు. చాలా మంది ప్రజలు ఆపదలో ఉన్నారని వెంటనే ఎలాంటి షరతులు లేకుండా ఇధులను విడుదల చేయాలని రేవంత్ కోరారు. విపత్తు నిధుల వినియోగం విషయంలో కేంద్రం అమలు చేస్తున్న కఠినమైన నిబంధనలు కొంత వెసలుబాటు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మంకు మున్నేరు వాగు వల్ల వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే శాశ్వత పరిష్కారమని సీఎం అన్నారు.



విపత్తు నిధుల వినియోగం విషయంలో కేంద్రం అమలు చేస్తున్న కఠినమైన నిబంధనల వల్ల తెలంగాణలో జరిగిన నష్టాన్ని పూడ్చలేమని ముఖ్యమంత్రి రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇప్పుడు నిబంధనల ప్రకారంతెలంగాణ రాష్ట్రం మొత్తం మునిగిపోయినా ఎన్డీఆర్ఎఫ్‌లో అందుబాటులో ఉన్న రూ.1350 కోట్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి అంటున్నారు. కేంద్ర బృందానికి ఈ పరిస్థితి వివరించారు. ఒక కిలోమీటరు రోడ్డు దెబ్బతింటే కేవలం రూ.లక్ష ఖర్చు చేయాలని రేట్లు నిర్ణయించారని వాటితో తాత్కాలిక మరమ్మత్తులు కూడా చేయలేమని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన అపార నష్టంతోపాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎస్ఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని.. అది చూశాక కేంద్రం నిధుల విషయంలో నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు.

## పిఠాపురంలో మాజీ సీఎం, వైయస్ జగన్ పర్యటన



కానీ, సీఎం చంద్రబాబు ఆ పని చేయలేదు. సీఎస్ కూడా ఏ మాత్రం పట్టించుకోలేదు.

సీఎం చంద్రబాబుకు మానవత్వం ఉంటే, మనుషుల విలువ తెలిసి ఉంటే, స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి, ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుని, ముందు జాగ్రత్తలు చేపట్టే వారు. కానీ, అవేమీ చేయలేదు. అన్నీ గాలికొదిలేశారు.

నేను చంద్రబాబును అడుగుతున్నాను. ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం దాదాపు 23 టీఎంసీలు.

సెప్టెంబరు 1న ఏలేరు రిజర్వాయర్‌కు 9950 క్యూసెక్స్ ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రభుత్వం జాగ్రత్త పడి ఉంటే, ఆ మొత్తం కిందకు వదలాలి.

ఎందుకంటే దిగువన కాలువ సామర్థ్యం 14 వేల క్యూసెక్స్.

అలా అప్పుడు నీరు వదిలి ఉంటే, ఆ కాలువ కూడా పొంగకుండా ఉండేది. కానీ ప్రభుత్వం ఏం చేసింది. కేవలం 300 క్యూసెక్స్ మాత్రమే వదిలిపెట్టింది.

సెప్టెంబరు 4న 5400 క్యూసెక్స్ వస్తే, బయటకు పంపింది కేవలం 300 క్యూసెక్స్ మాత్రమే.

అయినా రిజర్వాయర్‌లో పరిస్థితిని చూసి, ఏ మాత్రం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేయలేదు. ఫ్లడ్ ఫ్లో కుషన్ ఏర్పాటు చేయలేదు. పైనుంచి నీరొస్తున్నా నిర్లక్ష్యం చూపారు. కేవలం 300 క్యూసెక్స్ మాత్రమే వదిలారు.

దీంతో 9వ తేదీ నాటికి ఏలేరు రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీంతో కిందకు 21500 క్యూసెక్స్ వదిలారు.

10వ తేదీన 25270 క్యూసెక్స్ వదిలారు. అంటే, కాలువ సామర్థ్యాన్ని మించి నీరు వదిలారు. ఇవన్నీ వాస్తవాలు.

ఇది మానవత్వం లేని ప్రభుత్వం. ప్రజల గురించి అస్సలు పట్టింపులేదు.

అబద్దాలు చెప్పడంలో సీఎం చంద్రబాబు గోబెల్స్‌కు తమ్ముడు అవుతాడు. పచ్చి అబద్ధాలు చెబుతాడు. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూడా దిట్ట.

ఇక ఆయనకు నిత్యం వంత పాడే మీడియా ఉంది.

ఒకవైపు ఈ వాస్తవాలు ఇలా ఉంటే.. ఏలేరు ఆ్యధునికీకరణపైనా చంద్రబాబు అబద్దాలు చెప్పారు.

ఏ కెనాల్ ఆధునికీకరణ అయినా, అందులో నీళ్లు లేనప్పుడు, క్రాప్ హాలీడే ప్రకటిస్తే తప్ప, అది సాధ్యం కాదు.

తొలుత ఏలేరు కాలువ ఆధునికీకరణను 2008లో వైయస్సార్‌గారు చేపట్టారు. రూ.38 కోట్లతో పనులు చేపట్టారు. ఆ తర్వాత ఎవరూ ఆ పని చేయలేదు.

2014లో చంద్రబాబు సీఎం అయ్యాక, అంచనాలు పెంచారు తప్ప, పనులు మాత్రం చేయలేదు.

నిజానికి అప్పుడు రిజర్వాయర్‌లో నీళ్లు కూడా పెద్దగా లేవు. 2015లో అంచనాలు రూ.295 కోట్లకు పెంచినా, పనులు పూర్తి చేయలేదు.

మా ప్రభుత్వం వచ్చాక, వరసగా వర్షాలు కురవడంతో, కాలువ ఆధునికీకరణ పనులు వేగంగా చేయలేకపోయాం. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 4 ఏళ్లు, వర్షాలు లేవు. అయినా పనులు ఎందుకు చేయలేదు?

ప్రజలను ఇబ్బందుల పాలైనా, ఇప్పుడు కూడా చంద్రబాబు మమ్మల్ని వేలెత్తి చూపుతున్నాడు.

ఎక్కడ, ఏం జరిగినా.. దానికి కారణం జగన్ అంటున్నాడు.

దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా, ప్రతి దానికి మమ్మల్నే నిందిస్తున్నాడు.

ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థనలనూ నాశనం చేశారు.

రైతులకు పెట్టుబడి సాయం చేయడం లేదు. పంటల బీమా ప్రీమియమ్ కూడా కట్టడం లేదు.

వ్యవసాయ సీజన్ మొదలైంది. వారికి అందాల్సిన సున్నా వడ్డీ పంట రుణాలు ఏమయ్యాయి?

పెట్టుబడి సాయం రైతు భరోసా ఏమైంది? రూ.20 వేలు ఇస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

రైతులకు పంట నష్టం జరిగితే, గతంలో అన్ని వ్యవస్థలు పక్కాగా ఉండేవి. ఆర్బీకేలు ఉండేవి. ఇన్సూరెన్స్ ఉండేది. ఇన్‌పుట్ సబ్సిడీ ఉండేది.

రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని విధాలుగా ఆదుకునే వాళ్లం. కానీ ఇప్పుడు అవేవీ లేవు.

గతంలో రైతులకు ఎంత వచ్చేది? ఒక్కసారి ఆలోచించండి.

ఇప్పుడే కనుక జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే.. రైతులకు పెట్టుబడి సాయం అంది ఉండేది. సీజన్ ప్రారంభంతోనే సాయం చేసి ఉండేవాళ్లం.

గతంలో పంట నష్టం జరిగితే హెక్టార్‌కు రూ.17 వేలు ఇచ్చాం. గతంలో చంద్రబాబు హయాంలో అది కేవలం రూ.15 వేలు మాత్రమే.

ప్రీమియమ్ కట్టి ఉండే వాళ్లం కాబట్టి రూ.24 వేల నుంచి రూ.25 వేల వరకు బీమా పరిహారం వచ్చేది.

దాంతో పాటు, పెట్టుబడి సాయం, సున్నా వడ్డీ కింద దాదాపు రూ.5 వేల వరకు.. అన్నీ కలిపి రైతులకు ప్రతి ఎకరాకు దాదాపు రూ.45 వేల వరకు సాయం అంది ఉండేది.

కానీ, ఈ పెద్ద మనిషి ఏం చెబుతున్నాడు. ఎకరాకు రూ.10 వేలు ఇస్తానన్నాడు.

కానీ ఎలా? ఈ క్రాపింగ్ లేదు. ఆర్బీకేలు లేవు. వ్యవస్థ లేదు.

ఇంకా ఇన్సూరెన్స్ గురించి చెప్పడం లేదు. భరోసా గురించి మాట్లాడడు. ఇన్ని విధాలుగా రైతులు నష్టపోతున్నా చంద్రబాబు మాట్లాడడని విమర్శించారు

## టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వైసీపీ నేతలకు బిగ్ రిలీఫ్..!

తదుపరి విచారణ జరిగేంత వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని దర్యాప్తు అధికారులకు సూచించింది సుప్రీంకోర్టు. విచారణకు పూర్తి స్థాయిలో సహకరించాలని, ఎప్పుడు విచారణకు పిలిచినా వెళ్లాలని వైసీపీ నేతలను ఆదేశించింది సుప్రీంకోర్టు. నిందితులు విచారణకు సహకరించే వరకే వారిని అరెస్ట్ చేయకుండా ఈ రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ నిందితులు విచారణకు సహకరించకపోతే కచ్చితంగా వారిని అరెస్ట్ చేసే అవకాశాలు ఉంటాయి. ముందస్తు బెయిల్ కోసం దేవినేని అవినాశ్, జోగి రమేశ్ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సందర్భంగా కోర్టు ఈ కీలక ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

సాంకేతిక కారణాల రీత్యా ఇప్పుడు వీడియోలు చూడలేకపోతున్నామని, విచారణ కూడా చేపట్టలేకపోతున్నామని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అందువల్లనే ఈ కేసు విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. కాగా, ఇదే కేసులో ముందస్తు బెయిల్ ను హైకోర్టు నిరాకరించడంతో నిందితులుగా ఉన్న పలువురు వైసీపీ నేతలను (నందిగం సురేశ్, లేళ్ల అప్పిరెడ్డి) పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక, దేవినేని అవినాశ్, జోగి రమేశ్ లకు సుప్రీంకోర్టు ఆదేశాలతో అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ దక్కినప్పటికీ.. వారిద్దరూ తమ పాస్ పోర్టులను దర్యాప్తు సంస్థలకు సరెండర్ చేయాల్సి ఉంటుంది. అలాగే తప్పనిసరిగా విచారణకు సహకరించాల్సిన అవసరం ఉంటుంది.





## చిత్తూరు ఎంపీ ప్రసాద రావు కృషితో పాకాల రైల్వే స్టేషన్ కు మహార్దశ

**కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ ఆమోదం..**

**ఉత్తర్వులు జారీ చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ**

**వచ్చే ఏడాది మార్చి నుంచి ప్రారంభం కానున్న నిర్మాణపు పనులు..**

చిత్తూర్ సెప్టెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్): చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషి ఫలితంగా పాకాల రైల్వే స్టేషన్ కు మహార్ధశ పట్టనుంది. పాకాల ప్రజల చిరకాల కల నెరవేరనుంది. పాకాల రైల్వే స్టేషన్ ను అన్ని రకాల అభివృద్ధి చేయాలని సంకల్పించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర రైల్వే శాఖామంత్రి సమర్పించి, పాకాల రైల్వే స్టేషన్ ను ఆధునీకరించాలని విజ్ఞప్తి చేశారు. దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర రైల్వే శాఖ పాకాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఎనిమిదిలో లైన్ల రైల్వే రహదారి మార్గాలతో పాటు.. కోచ్ ఫ్యాక్టరీని వచ్చే ఏడాది మార్చి నుంచి నిర్మించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న జరిగిన సేఫ్టీ మీటింగ్లో పాకాల రైల్వే స్టేషన్ కు సంబంధించి, కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలోనే సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ గుంతకల్ డివిజనల్ ఆఫీస్ కు ఉత్తర్వులు జారీ అయ్యాయని, రైల్వే ఇంజనీరింగ్ అధికారులు కూడా వచ్చే ఏడాది మార్చి నుంచి పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.



## ప్రభుత్వంపై తిరగబడటానికీ సిద్ధం

**ఉదండాపూర్ నిర్వాసితులకు ప్యాకేజీ పెంచాల్సిందే**

**ఆరు నెలల్లో పునరావాసం కల్పిస్తాం**

**జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**



జడ్చర్ల, సెప్టెంబరు 13: ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు, ముంపువాసులకు అండగా ఉంటానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హామీ ఇచ్చారు. తాను అధికార పార్టీలో ఉన్నానని, అయినా నిర్వాసితుల పక్షాన పోరాటం చేసేందుకు ప్రభుత్వంపై తిరగబడతానని చెప్పారు. జడ్చర్ల మండలం దేవునిగుట్ట తండాకు వెళ్లే దారిలో ముంపువాసులకు పునరావాస కల్పించే స్థలంలో ఉదండాపూర్, వల్లూరు గ్రామాలు, ముంపునకు గురవుతున్న తండాల ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదండాపూర్ నిర్వాసితులకు, ముంపు గ్రామాల వారికి ప్యాకేజీ పెంచాల్సిందేనని చెప్పారు. కాంట్రాక్టర్లకు రూ.వందల కోట్లు పెంచినప్పుడు సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు సైతం పరిహారం పెంచాలన్నారు. పరిహారం పెంచేందుకు డబ్బులు లేవంటే ఒప్పుకోనన్నారు. పునరావాసం కల్పించే ప్రాంతంలో ఆరు నెలల్లోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయించి, అందచేస్తామని వెల్లడించారు. రెవెన్యూ సమస్యలపై ఈ నెల 20న మొదటగా వల్లూరు గ్రామంలో అదనపు కలెక్టర్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఉదండాపూర్ రిజర్వాయర్ గుండె వంటిదని, ప్రాజెక్టు పూర్తయితే దాదాపు ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టులో ఎక్కువగా నష్టపోయింది ఉదండాపూర్, వల్లూరు గ్రామస్థులేనన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, పరిహారం పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని వెల్లడించారని తెలిపారు. ముంపు గ్రామాలలో చేపట్టిన సర్వేలలో అవకతవకలు జరిగాయని, అధికారులు ఒక్కో సందర్భంలో ఒక్కో మాదిరిగా మాటా_డి మభ్యపెడుతున్నారంటూ నిర్వాసితులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అవసరమైతే రీ సర్వే చేయించి, జరిగిన అవకతవకలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భూసేకరణ స్పెషల్ కలెక్టర్ ముకుంద్‌రెడ్డి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఇరిగేషన్‌శాఖ ఎస్ఈ శ్రీనివాస్, జడ్చర్ల తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఇరిగేషన్‌శాఖ, రెవెన్యూశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను నిర్మిస్తాం

**మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**శ్రీశైలం ముంపు నిర్వాసితులనూ ఆదుకుంటాం**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**అలంపూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం**



అలంపూర్ చౌరస్తా, సెప్టెంబరు 13: అలంపూర్ నియోజకవర్గాన్ని సస్యశామలం చేసేందుకు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని, అందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణరావుతో కలిసి పాల్గొన్నారు. చైర్మన్‌గా బింగిదొడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్‌గా పచ్చర్ల కుమార్, మరో 16 మంది సభ్యులతో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పుష్పమ్మ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు వారు జోగుళాంబ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో వ్యవసాయ రంగంలో రాష్ట్రం ముందుకు పోతోందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను ఎగ్గొట్టడమేగాక రుణమాఫీపై లేనిపోని ఆరోపణలు చేస్తోందన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.7,500 మంజూరు చేసేందుకు సీఎం సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు పంటలు సాగు చేసి నష్టపోవద్దని, ప్రతీ ఎకరాకు ఇన్సూరెన్స్ ప్రీమియమ్ చెల్లిస్తున్నామన్నారు. సబ్ మార్కెట్‌గా ఉన్న అయిజకు కూడా భవిష్యత్‌లో నూతన మార్కెట్ కమిటీని నియమిస్తామని హామీ ఇచ్చారు. శ్రీశైలం నిర్వాసితులను ఆదుకుంటామని, వచ్చే ఏడాది నాటికి బీచుపల్లి వద్ద ఉన్న ఆయిల్ ఫాక్టరీని పూర్తిగా అందుబాటులోకి తెస్తామని చెప్పారు.

**శ్రీశైలం నిర్వాసితులను బీఆర్ఎస్ మోసం చేసింది : మంత్రి జూపల్లి**

1985 నుంచి వంచనకు గురైన శ్రీశైలం నిర్వాసితులను గడిచిన పదేళ్లలో కేసీఆర్ కూడా మోసం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. తమ ప్రభుత్వం హయాంలో ఆర్థిక సాయం చేసేందుకు సీఎంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రకటనకు ముందు సభ మధ్యలో ముంపు నిర్వాసితులు తమకు న్యాయం చేయాలంటూ బ్యానర్ ప్రదర్శించారు. ఆర్డీఎస్ రైతులకు న్యాయం చేసేందుకు ఆనాడు సంపత్ తుమ్మిళ్ల కోసం పోరాటం చేశాడన్నారు. ప్రాజెక్టు వచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వాయర్లను నిర్మించడంలో విఫలమైందన్నారు. రిజర్వాయర్లు నిర్మించడమేగాక.. జూరాల సామర్థ్యాన్ని పెంచి, ఆర్డీఎసకు లింకు చేసే పక్రియను ప్రారంభిస్తామన్నారు. ఆయిల్ పామ్ పండించే రైతులకు ఏడాదికి రూ.1.5 లక్షల ఆదాయం వచ్చేలా చూస్తామన్నారు.

**ఓట్ల కోసమే ఆస్పత్రి నిర్మాణం: సంపత్**

ఆనాడు అలంపూర్ ప్రజల ఓట్లు దండుకునేందుకే హడావిడిగా వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించారని మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఆస్పత్రి నేడు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిందన్నారు. ఆస్పత్రిని వినియోగంలోకి తెచ్చేందుకు మంత్రులు సహకరించాలని కోరారు. అలంపూర్ చౌరస్తాలో మినీ బస్‌డిపోను ఏర్పాటు చేయాలని, ఆర్డీఎసను ఆధునీకరించాలని, మల్లమ్మకుంట, వల్లూరు, జులెకల్ రిజర్వాయర్లను కూడా నిర్మించాలని మంత్రి తుమ్మలను కోరారు. సభ మధ్యలో ఓ వృద్ధుడు లేచి అలంపూర్‌లో అన్యాక్రంతం అవుతున్న సీలింగు భుములను కాపాడాలని నినదించాడు. కార్యక్రమంలో కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీవో రామచందర్, మార్కెటింగ్ ప్రాంతీయ ఉప సంచాలకులు ప్రసాదరావు, కార్యదర్శి ఎల్లస్వామి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిఘా నీడన గణేష్ శోభాయాత్ర

**కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్న ఎస్పీ**

**- ఎస్పీ యోగేష్ గౌతమ్**

**- జిల్లాలో సీసీ కెమెరాల బిగింపు**

**- కంట్రోల్ రూంలో పుటేజీల పరిశీలన**



నారాయణపేట, సెప్టెంబరు 13 : జిల్లా వ్యాప్తంగా జరిగే గణేష్ నిమజ్జనాన్ని పోలీస్ శాఖ పరంగా చేపట్టి పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలి పారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల పుటేజీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరా నిఘా నీడలో జిల్లాలో గణేశుడి శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. ప్ర శాంత నిమజ్జనానికి ప్రజలు సహకరించాలని కోరారు. జిల్లాలో 1524 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారని, ఇప్పటివరకు జిల్లా పరిధిలో 229 విగ్ర హాలను నిమజ్జనం చేశామన్నారు. జిల్లా కేంద్రం లోని గణేష్ మార్గ్ నుంచి కొండారెడ్డిపల్లి చెరువు వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించి, ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసుల సూచనలకు అనుగుణంగా ఉత్సవ సమితి సభ్యుడు నడుచుకొని నిమ జ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగేలా సహక రించాలన్నారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు జిల్లా పరిధిలో బెల్టు షాపులపై దాడులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో సీఐ రాంలాల్, ఆర్ఐ నర్సింహ, ఐటీ కోర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## ధన్వాడలో వైరల్ జ్వరాలు

**ధన్వాడలో సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది**

**- సర్వే చేసిన వైద్య సిబ్బంది**

ధన్వాడ, సెప్టెంబరు 13 : మండల కేంద్రంలో గత కొద్దిరోజులుగా చిన్నారుల నుంచి పెద్దల వరకు వైరల్ జ్వరాలు వస్తున్నాయి. ప్రధానంగా డెంగీతో పాటు, టైఫాయిడ్ జ్వరాలతో చాలామంది అనారోగ్యానికి గురవుతున్నారు. డెంగీ జ్వరంతో ఇటీవల ఓ బాలుడు కూడా మృ తి చెందాడు. అదేవిధంగా కోట పక్కాలోని ఎనిమిదో వార్డులో కురు మూర్తి కుమారుడికి డెంగీ వచ్చింది. దీంతో బాలుడికి తల్లిదండ్రులు పేట ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు చేయించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజలు జ్వరాలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తు న్నారు. వైద్య సిబ్బంది రాఘవేందర్, అశోక్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు శుక్రవారం ఎనిమిదో వార్డులో సర్వే చేశారు. ఎవరెవరికి జ్వరాలు వచ్చాయో వివరాలు సేకరించారు. ముందస్తుగా ఆ వార్డులో వైద్య సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లారు. జ్వరాలు వస్తున్న కారణంగా అందరు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.



# సేంద్రియ ఎరువులు-వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యత

## తోడేండ్ల పల్లెలో రైతు సదస్సులు

## పాల్గొన్న వినూత్న ఆగ్రోటెక్ ప్రతినిధులు



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:**
ప్రస్తుత వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెట్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్ అన్నారు.

శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని తోడేళ్ల పల్లె గ్రామంలో సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు చేపట్టవలసిన జాగ్రత్తలు, సూచనలపై రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి బిల్లా రాజేష్ యాదవ్ తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నాయక్, మస్తాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సు కార్యక్రమంలో వారు నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరుగుతుందన్నారు. వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వలన భూమిలోని జీవరాశు లలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవులు పై పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు. తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకొని భూమికి ఉన్న సహజ గుణాలు మరియు భూ ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షీనిస్తుందన్నారు. తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమైన భారం కూడా పడుతుందన్నారు.

"వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సంవత్సరాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తుందన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు.

**సేంద్రియ జీవన ఎరువులైన**

"యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్,జీవన్



గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××%, కే జి ఎఫ్ 6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ (కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు అధిక దిగుబడులు ఇవ్వడంతో పాటు ఎక్కువ లాభాలు రైతులు పొందుతారన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు. రైతు సోదరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత తహసీల్దారుపై చర్యలకు లోకాయుక్త ఆదేశాలు

**-పట్టా రద్దుకు లోకాయుక్త సిఫారసు.**

**-ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని లోకాయుక్త ఆదేశాలు**

**పొన్నలూరు, సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** పొన్నలూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో గతంలో ఎఫ్ఎసి తహసీల్దారుగా పనిచేసిన పి. ఖాదర్ వలి పై చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశించినట్లు సామాజిక కార్యకర్త ప్రముఖ జర్నలిస్ట్ షేక్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2020లో కోటపాడు రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 21-2, 21-3, లోని విస్తీర్ణం య10-25 సెంట్లు గయాలు భూమిని డబ్బు రాజకీయ పలుకుబడి కలిగిన ప్రైవేటు వ్యక్తులకు వెబ్ ల్యాండ్ ఆన్లైన్ నందు నమోదు చేసి పట్టాదారు పాసుబుక్ లు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులకు నష్టం కలిగించి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన తహసీల్దారు పై క్రిమినల్ చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులను కాపాడవలసినదిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తలో ఫిర్యాదు చేశానన్నారు. దీనిపై స్పందించిన లోకాయుక్త జడ్జి వారు విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన విశ్రాంత ఎఫ్ఏసీ తహసీల్దారు పి. ఖాదర్ వలి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు వ్యక్తులకు మంజూరు చేసిన పాసుబుక్ లు రద్దుచేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. స్పందించిన పొన్నలూరు తహసిల్దారు వి. పుల్లారావు ఆదేశాలతో కోటపాడు గ్రామ రెవి న్యూ అధికారి మెండ వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.



ప్రభుత్వ భూములను ఆక్రమించడం చట్టరీత్యా నేరమని.. చట్టాన్ని ఉల్లంఘించి ప్రభుత్వ భూములను సాగు చేస్తే చట్టపరంగా ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు హెచ్చరించారు.

# ఆళ్లగడ్డలో ప్రతి ప్రబలిన అతిసారం.. ముగ్గురు మృతి

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం**



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ఆళ్లగడ్డ లో అతిసార వ్యాధి కోరలు చాచడంతో ఇప్పటివరకు ముగ్గురు మృతి చెందారు. స్థానిక ఆళ్లగడ్డలోని అభ్యుదయ కాలనీ లో వాంతులు విరోచనాలతో చంద్ర (51) బాబు (70) , చాంద్ వెతికి చెందిన చాంద్ బి (70) అనే మహిళ మృతి చెందారు. మరో 50 మందికి పైగా అస్వస్థతకు గురికావడంతో అర్బన్ హెల్త్ సెంటర్ కు తరలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే అప్రమత్తమై అభ్యుదయ కాలనీలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. సద్దాం కాలనీ, దొమ్మర కాలనీ, అభ్యుదయ కాలనీలలో కూడా అతిసార ప్రబలింది. అతి సార వ్యాధిగ్రస్తులతో ఆళ్లగడ్డ అర్బన్ ఆసుపత్రి రోగులతో నిండిపోయింది.

ఈ విషయమై అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో అతి సార వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవడం జరిగిందని మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా మృతి చెందిన వారు గణేష్ నిమజ్జనం



రోజున చేతులు కడుక్కోకుండా రంగులు అంటించుకొని ప్రసాదాలు తినడం వల్ల వాంతులు విరోచనాలకు గురైనట్లు తెలిపారు. ప్రజలు కాచి చల్లార్చి వడగట్టిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు.

ఆహార పదార్థాలు కూడా వేడిగా ఉన్నప్పుడు భుజించాలని బయట పదార్థాలు తినరాదని డాక్టర్ నరసింహ హెచ్చరించారు.

# ఏళ్ల తరబడి కథలని విద్యాశాఖ అధికారి..

**ఆళ్లగడ్డ ఎం ఈ ఓ కు బదిలీలు వర్తించవా... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ ఎస్ ఓ డిమాండ్....**



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** స్థానిక ఆళ్లగడ్డ పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారుఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్

మాట్లాడుతూ, ఆళ్లగడ్డ మండల విద్యాశాఖ అధికారి శోభ వివేకవతి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయని తెలియపరచినప్పటికీ ఏ ఒక్క కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల గాని విజిట్ చేసిన దాఖలాలు లేవని విజిట్ చేసి చర్యలు తీసుకోవడంలో అంతర్యమేముందని వారు విమర్శించారు, దీనికి కారణం విద్యాశాఖ అధికారులు ఇటువంటి వారిని బదిలీ చేయకపోవడం , తద్వారావీరికి ఇక్కడ గట్టి సంబంధాలు ఏర్పడి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలతో లాలూచీలు పడుతూ వారి బలంతోఎవడు ఏం చేస్తారులే అనే బలం ఇచ్చేంతవరకు జిల్లా విద్యాశాఖ అధికారులు అనుసరించడం చాలా దుర్మార్గమైన చర్య ఈమెను ఇక్కడి నుండి బదిలీ చేయకపోవడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు, సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగి ఏ ఉద్యోగి అయినా ఐదు సంవత్సరాల నుంచి పని చేస్తే ట్రాన్స్ఫర్ చేస్తారు కానీ ఆళ్లగడ్డ పట్టణంలో విద్యాశాఖ అధికారిని ట్రాన్స్ఫర్ చేయడంలో ఏదో తెలియని కోణం ఉందని వారు విమర్శించారు, ఈ విధంగా చేయడం వల్ల వీరు ఉపాధ్యాయులను గాని హెడ్మాస్టర్ లను గాని ప్రజా సంఘాల నాయకులు గాని లెక్క చేసే పరిస్థితిలో లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు, పాఠశాలలో పునః ప్రారంభమైనప్పటి నుంచి ఇంతవరకు ఏ ఒక్క కార్పొరేట్ ప్రైవేటు పాఠశాల విజిట్ చేసి పుస్తకాల అమ్ముతున్నారు గాని యూనిఫామ్ అమ్ముతున్నారు గాని ఐఐటి నీట్ అని చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విషయంపై ఏ ఒక్క రోజైనా ఆళ్లగడ్డ ఎంఈఓ తనిఖీ చేసి ఏ ఒక్క పాఠశాలను సీజ్ చేసిన దాఖలాలు లేవని వారిపైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ప్లేగ్రౌండ్ లేకుండా ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా పార్కింగ్ ప్లేస్ లేకుండా అపార్ట్మెంట్లలో రేకుల షెడ్లలో ఇండ్లలో పెట్టుకొని క్వాలిఫైడ్ లేని టీచర్ల తో ఫిట్నెస్ లేని బస్సులతో నడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు పది సంవత్సరాల దాటితే సొంత బిల్డింగ్ నిర్మించుకోవాలన్నా నిబంధన ఉన్న అవన్నీ ఏమి పట్టించుకోకుండా ఏళ్ల తరబడి రెంటేడ్ బిల్డింగ్ లో విద్యను బోధిస్తూ వచ్చే ఫీజులతో స్కూల్ డెవలప్మెంట్ కోసం ఉపయోగించకుండా వారి ఆదాయాన్ని పెంచుకుంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటూ వారి ఆదాయాన్ని పెంచుకుంటున్నారు తప్ప టీచర్లు జీతాలు గాని సొంత బిల్డింగ్ కానీ కట్టించుకోవాలని ఆలోచన పక్కన పెట్టి ఇంకా డబ్బులు సంపాదించాలని ఆలోచనలతో ఐఐటీ నీట్ అక్రమ బోధన నిర్వహిస్తూ మామూలుగా రెగ్యులర్ కరికులంలో ఐఐటి ఒక భాగమైనప్పటికీ వీరు మేము వెరైటీగా చెప్తాం మీ పిల్లోడు కంపల్సరీ ఐఐటి సీటు కొడతాడు అని విద్యార్థుల తల్లిదండ్రులకు కల్లబొల్లి మాటలు చెప్పి మసి పూసి మారేడు కాయ చేస్తున్నారని వారు తెలియజేశారు, ఐఐటి నీట్ ఒలంపియాడ్ చేరండి అని చెప్పే టీచర్లకే దేశంలో ఎన్ని ఐఐటి



కాలేజీలు ఉన్నాయని కూడా తెలియదు కానీ విద్యార్థులు తల్లిదండ్రులను నిట్ట నిలువుగా ముంచుతున్నారని వారు వివరించారు, ప్రభుత్వ నిబంధన ప్రకారం 30 మంది విద్యార్థులు దాటితే ఇద్దరు టీచర్లు ఉండాలి అని నిబంధన ఉన్నప్పటికీ కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు, అవన్నీ పక్కనపెట్టి 40, 50 మందికి ఒకే టీచర్తో బోధన చెప్పిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకపోవడం కారణం ఇక్కడి విద్యాశాఖ అధికారిని ఏళ్ల తరబడి ఉంచడం వారికి పరిచయాలు పెరగడం వారితో లాలూచీలు పడడం వల్ల చర్యలు తీసుకోలేని మండల విద్యాశాఖ అధికారి శోభ వేదవతి గారిని మండలంలో ఇంతకుమించి ఉంచడం అవసరం లేదని వీటి విషయంపై డిఇఓ సుధాకర్ రెడ్డి కి ఫోన్ ద్వారా తెలియపరచినప్పటికీ ఎప్పటికీ గవర్నమెంట్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం చాలా బాధాకరమైన విషయమని పైన తెలిపిన వీటన్నిటి పైన తక్షణమే స్పందించి రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆర్ జె డిస్పందించి స్పందించని డీఈఓపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని పైన తెలిపిన విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని ఈమే పై కఠినమైన చర్యలు తీసుకొని తక్షణమే ఇక్కడ నుండి బదిలీ చేసి నూతన విద్యాశాఖ అధికారిని నియమించి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వాటిని

నియంత్రించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు తెలిపారు. లేనిపక్షంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ గా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ నాయకులు లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.....

## జవాబుదారీతనంతో ప్రజలకు సేవలు అందించాలి

**పారదర్శకత పాలన అందించడమే తన లక్ష్యం**

**తనకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు**





**బాపట్ల సెప్టెంబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)::** నియోజకవర్గంలో అధికారులు ఎవరైనా ప్రజలకు పారదర్శకత పాలన అందించాలని వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. శుక్రవారంతో ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నాలుగు పర్యాయాలుగా నియోజకవర్గంలో వివిధ పార్టీలను గెలిపించిన ప్రజలు తాను పోటీ చేసిన సమయంలో అఖండ మెజార్టీతో గెలిపించిన బాపట్ల నియోజకవర్గ ఓటర్లకు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంలో ప్రజలకు సేవలు అందించడంతోపాటు,అధిక వర్షాలతో విజయవాడ ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాలు మునిగిపోయి ప్రజలు అల్లాడిపోయిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో వరద బాధితులకు పార్టీ నాయకులు మంత్రులు,ఎమ్మెల్యేలు,వివిధ సంఘాల నాయకులుస్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సేవ చేయడం చాలా సంతోషన్ని కలిగిస్తుందని అన్నారు. వారంలో ఆరు రోజులు నియోజవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడంతో పాటు వార్డులలో గ్రామాలలో పర్యటన చేసి స్వయంగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానన్నారు. సోమవారం, మంగళవారం బాపట్ల ప్రధాన తెదేపా కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజల అర్జీలను స్వీకరిస్తానని, బుధవారం బాపట్ల రూరల్ పార్టీ నాయకులతో పార్టీ కార్యాలయంలో ఉండడంతోపాటు, గురువారం కర్లపాలెం పార్టీ కార్యాలయంలో, శుక్రవారం పిట్టలవానిపాలెం పార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వారంలో ఒకరోజు గ్రామాలలో,పట్టణంలోని వార్డులలో పార్టీ నాయకులతో,అధికారులతో కలిసి నాలుగు గంటల పాటు పర్యటన చేస్తున్నట్లు వివరించారు. అసెంబ్లీ సమావేశాలలో తప్ప మిగిలిన రోజులలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు పేర్కొన్నారు.బ్యూటీ బాపట్ల నియోజకవర్గంగా తయారు చేసి ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలనే ఆలోచన విధానంతో ముందుకు వెళుతున్నానని, ఆర్టీసీ,బాపట్ల ఏరియా వైద్యశాల వివిధ ప్రభుత్వ శాఖలలో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారుల ద్వారా ఉత్తమమైన సేవలను ప్రజలకు అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రహదారుల మరమ్మత్తులు చేయిస్తానని ఇప్పటికే మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు త్వరలో మరమత్తులకు నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బాపట్లలో ఉన్న మెడికల్ కళాశాల పనులు త్వరలో ప్రారంభమవుతాయని బాపట్ల కేంద్రంగా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని వివరించారు. పురపాలక సంఘ పరిధిలో ఉన్న పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, మార్కెట్ యార్డు వద్ద ఉన్న పురపాలక సంఘ స్థలాన్ని కూడా త్వరలోనే నూతన పార్కుగా ఏర్పాటు చేస్తున్నామని, పేరం గరుడ చలం నాయుడు తూర్పు సత్రం స్థలాన్ని లీజుకి తీసుకొని అక్కడ కూడా పార్కు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. అత్యధిక సంఖ్యలో యువత ద్విచక్ర వాహనాలపై వెళుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తలకు గాయాలై మరణిస్తున్నారని,హెల్మెట్ ధరించడం వలన తలకు గాయం కాకుండా మరణించకుండా ఉంటారని వివరించారు.

## నీట మునిగి రెండు ఎద్దుల మృతి.



**వెలుగోడు సెప్టెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు మండల పరిధిలోని బోయ రేవుల గ్రామ పొలం సేద్యం కొరకు వెళ్లిన కురువ వెంకటరమణ రెండు ఎద్దులు బండి నీటి ప్రవాహంలో కొట్టుకొనిపోయి ఎద్దులు నీట మునిగి మృతి చెందాయి. తెలుగు గంగ స్పిల్ వే గేట్లను మూసి వేసి మృతి చెందిన ఎద్దులను బయటికి తీసి అక్కడే గుంత తీసి ఖననం చేశారు.ఎద్దులు సుమారు ఒక లక్ష 30 వేల రూపాయలు వరకు ఉంటుంది. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుండి సహాయం అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల లో ఘనంగా హిందీ దివస్.

**వెలుగోడు సెప్టెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్** జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలోహిందీ దివస్ ను ఘనంగానిర్వహించారు. హిందీ దివస్ ను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ హిందీ భాషా జాతీయ భాష అని భారతదేశంలో ఉత్తర రాష్ట్రాలలో ఇది అధికార భాషగా చలామణి అవుతుందన్నారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జి రవిశంకర్ మాట్లాడుతూ హిందీ భాషా స్వతంత్రం అనంతరం కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా సెప్టెంబర్ 14న గుర్తించి హిందీ దివస్గా ప్రకటించింది అన్నారు .

సయ్యద్ మొయినుద్దీన్ మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకుంటే భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో స్వేచ్ఛగా పర్యటించవచ్చు వారితో సత్సంబంధాలు మరియు ఉత్తర ప్రత్యుత్తరాలను నిర్వహించవచ్చు అని తెలిపారు . హిందీ మరియు ఉర్దూ భాషలో అక్కా చెల్లెలు లాంటివి అని పేర్కొనడం జరిగినది. హిందీ భాషా సీనియర్ ఉపాధ్యాయులు సురేంద్ర సింగ్ మాట్లాడుతూ హిందీ చాలా సరళమైన భాష అని మరియు ఇది జాతీయ భాష అని భారత రాజ్యాంగం హిందీ భాషలోనే రచించడం జరిగిందని చెప్పారు.దీని లిపి దేవనాగరి లిపి అని వివరించారు.ముల్లా మొహమ్మద్ రఫీ హిందీ భాష సహకారంతో ఉత్తర భారత దేశంలోని ఆ రాష్ట్రంలో ప్రజలతో వ్యాపార రీత్యా సత్సంబంధాలు పెట్టుకోవచ్చు అని చెప్పడం జరిగినది .భారతదేశంలోని ఉత్తర రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలలో ఇది హిందీ మీడియంలో విద్యాభ్యాసము కొనసాగుతుందని చెప్పారు.హిందీ దివస్ సందర్భంగా విద్యార్థుల ద్వారా ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు నాటకాలు అబ్బురపరిచాయి.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హిందీ బోధించే ఉపాధ్యాయులు అయినటువంటి సురేంద్ర సింగ్, ఎం మొహమ్మద్ రఫీ, అన్నపూర్ణమ్మ మరియు సునీత ను పాఠశాల సిబ్బంది దుశ్యాల మరియు పూలమాలతో మరియు గిఫ్ట్ లతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



# ప్రతి బాదిత మహిళ కు అండగా మహిళా కమిషన్ నిలబడుతుంది.

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి

కడప సెప్టెంబరు,13 (రిపబ్లిక్ న్యూస్)::- రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం మహిళల రక్షణ కోసం, మహిళల భద్రత కోసం మహిళా కమిషన్ ఎల్లవేళలా పనిచేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మిఅన్నారు.శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగారా ష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమం అయినటువంటి రాష్ట్రీయ 7వ "పోషణ్ మా" కార్యక్రమం జైళ్ళ నందు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. కడప మహిళా ప్రిజంన్స్ లో ముఖ్యంగా పోషకాహార లోపం, సమతుల్యత లేకపోవడం వల్ల కలిగే అనర్థాలు అనేకం కాబట్టి, పోషకాహారం కచ్చితంగా చేస్తూ చట్టం చేయడం జరిగిందన్నారు. పోషకాహారాన్ని ప్రతి ఒక్క మహిళకు, పిల్లలకు కచ్చితంగా అందాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలైనటువంటి పథకాల ద్వారా, సంక్షేమ పథకాల ద్వారా కూడా మహిళలను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. మహిళలు గర్భవతులు బాలింతలు యవ్వన మహిళలు కచ్చితంగా ఏదైతే ప్రభుత్వం ఇస్తున్నటువంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకున్నట్లయితే వారు గర్భవతి సమయంలో ఆరోగ్యవంతమైన బిడ్డను జన్మనిచ్చేందుకు, ఏలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు పుట్టిన బిడ్డ కూడా ఆరోగ్యవంతమైన బిడ్డగా, డెలివరీ సమయంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఈ పోషకాహారం అన్నది అత్యంత ప్రాధాన్యత ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళలందరూ కూడా ఉమెన్ ఎంపవర్మెంట్ అంటే కేవలం హోదా కాదని, కేవలం డబ్బు కాదని, రాజకీయం కాదని అన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ అంటే ఆరోగ్యం కూడా అత్యంత ప్రాధాన్యతమైన అంశం అన్నారు. ఆరోగ్యంతో పాటు సమాజంలో ఎన్వవర్మెంట్ రాజకీయాలలో ఎం పవర్ అవ్వాలి అని, ఆరోగ్యంలో ఎం పవర్ అవ్వాలని సంపూర్ణమైనటువంటి ఎన్వవర్మెంట్ సాధించినట్లని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రీయ " పోషణ్ మా" కార్యక్రమం చేయడం జరుగుతుందని గత 2 సంవత్సరాల క్రితం కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. రాయలసీమ జిల్లాలోని రెండు జిల్లాల్లో కూడా పోషణ్ మా కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. నిన్నటి దినం కర్నూలు జిల్లాలో కూడా పోషణ్ మా నిర్వహించడంజరిగిందన్నారు. ఈరోజు ముఖ్యంగా జైళ్లలో ప్రిజనర్స్ కోసమే ఎందుకు పెట్టామంటే లో జైలులో ఉన్న మహిళా ఖైదీలు ఎటువంటి సౌకర్యాలు పొందుతున్నారు, వారికి బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నారా లేదా, విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నారా లేదా, అని వారికి పోషకాహారాల విలువల గురించి, పోషకాహార ఆవశ్యకత గురించి తెలుసునా తెలియదా, ఇలాంటి విషయాలను తెలుసుకోక పోవడమే కాకుండా వారికి తప్పకుండా వారికి అందించే ఆహారంలో కూడా మహిళలకు, పిల్లలకు మంచి పోషక ఆహారం కచ్చితంగా అందించాలని తెలియజేస్తూ అక్కడున్న మహిళలకు ముఖ్యంగా ఏదైతే కంటి పరీక్షలు, గైనిక్ పరీక్షలు నిర్వహించే విధంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హెర్బల్ ప్లాంట్స్ జైలలో దీర్ఘకాలికంగా అక్కడే ఉంటున్నటువంటి ఖైదీలకు హెర్బల్ ప్లాంట్స్ తులసి, నిమ్మ, కలబంద, ఉసిరి, వేప మొక్కలు నాటడం వల్ల ఆరోగ్యకరమైనవాతావరణాన్ని నిర్మించిన వారమవుతామని అన్నారు. జైలలోఉన్నటువంటి వారు తప్పకుండా పరివర్తన చెందడానికి ఇది కూడా ఒకలాగాదోహదపడుతుందన్న ఉద్దేశంతోనే నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ద్వారా నిర్వహిస్తోందని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు చోట్ల పోషణ్ మా కార్యక్రమం కర్నూలు, కడప, రాజమండ్రి సబ్ జైల్లో నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ముఖ్యంగా జై ళ్ళలో ఉన్నటువంటి మహిళల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతోందన్నారు. అదేవిధంగా జైలలో ఉన్నటువంటి ఖైదీలు ఎవరైతే జైళ్ళకు వెళ్లిన తర్వాత బయట ఉన్న మహిళలకు, బయట ఉన్న సమస్యలను ఎవరికి చెప్పుకుంటారు అని , జైళ్ళలో సంవత్సరాల కొద్ది అక్కడే ఉన్నటువంటి మహిళ ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటుందని ఆ ఉద్దేశంతో ఒక ప్రొఫార్మా తయారుచేసుకొని ఇన్స్పెక్షన్ కూడా పెట్టుకున్నామని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి మహిళ జైళ్ళనుసందర్శించడం జరుగుతుందన్నారు. ఇన్స్పెక్షన్ చేస్తూ వారికి ఏ సదుపాయాలు ఉన్నాయని, వారు ఎటువంటి వాతావరణంలో ఉన్నారని, వారికి సరైనటువంటి వంట సముదాయములు, మరుగుదొడ్లు గాని, పడక సదుపాయాలు, వెంటిలేషన్ సంబంధించి గాని, మందులు, డాక్టర్లు అందుబాటులో ఉన్నారా లేదా, రాత్రి వేళల్లో ఏదైనా ఇబ్బంది వస్తే ఎలా ఉంది , ఎన్విరాన్మెంట్ ఎలా ఉంది, వ్యక్తిగత పరిశుభ్రత గాని, పరిసరాల పరిశుభ్రత గాని, ఇలాంటి వన్ని పాటిస్తున్నారా లేదా ఎలాంటి గదులు ఏ విధంగా ఉన్నాయి విశాలమైన గదులు ఉన్నాయా లేదా వీటన్నిటిని కూడా మానిసిక పరిస్థితి కూడా వీటిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. అక్కడ ఖైదీలుగా ఉన్నవారు ఖచ్చితంగా వారి మానసిక పరిస్థితికి అనేక సౌకర్యాలు కల్పిస్తూ వారు మార్పు చెంది బయటకు వచ్చే విధంగా చేయాలన్నదే మహిళా కమిషన్ ఉద్దేశమన్నారు. అదేవిధంగా వారి లో వారికి మార్పు వచ్చే విధంగా అవగాహన కార్యక్రమాన్ని జైలలో నిర్వహించడంజరుగుతుందని అన్నారు. ఇవన్నీ కార్యక్రమాలే కాకుండా రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం మహిళల రక్షణ కోసం, మహిళల భద్రత కోసం, మహిళా కమిషన్ ఎల్లవేళలా పనిచేస్తుందని అన్నారు. ప్రతి బాదిత మహిళకు అండగా నిలబడుతుందని అన్నారు. మహిళా సాధికారత అన్నది సమాజంలో నిజంగా మహిళకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఈ రాష్ట్రంలో ప్రతి మహిళకు గౌరవం ఇచ్చినప్పుడు, ప్రతి మహిళను వారి సొంత బిడ్డ లాగా చూసినప్పుడే మన ఇంట్లో బిడ్డలు కూడా క్షేమంగా



ఉంటారని అన్నారు. ఎక్కడో బయట జరిగిందన్న నిర్లక్ష్యం కాకుండా ఎక్కడ చూపే విధంగా కాకుండా వారు మారేలా చేయాలని వారిలో కూడా మార్పు తీసుకురావాలని చెప్పి ప్రతి ఒక్కరు కూడా పనిచేయాలని తెలియజేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా కడప జిల్లాలో ఈరోజు జరుగుతున్న పోషణ్ మా కార్యక్రమాన్ని ఉన్నామని ఆ తర్వాత కూడా కచ్చితంగా అనేక కార్యక్రమాలు కడప జిల్లా వేదికగా చేస్తామని ఉన్నారు. ప్రతి చోట కూడా పనిచేసే ప్రదేశాలలో వేధింపులు అన్నది ఎక్కువగా ఉన్నాయని అవి శారీరకంగా గాని మానసికంగా గాని అలాంటి వేధింపులపై కూడా కార్యక్రమాలు మహిళా కమిషన్ రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా ఉద్యోగులను ఒకచోట పిలిపించి అందరికీ కూడా అవగాహన చేస్తూ పోస్ట్ యాక్ట్ పై కూడా అవగాహన కల్పించడం మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు

# తెలుసుకోవాలనే తపన అలవర్చుకోవాలి

### కష్టానికి ప్రత్యామ్నాయం లేదు
### ఇంజినీరింగు మెడిసిన్ కంటే డిగ్రీ ఏమాత్రం తక్కువ కాదు.
### ఆర్ట్స్ కళాశాల 75 ఏళ్ల ప్లాటినం జూబ్లీ ఉత్సవాల్లో కలెక్టరు శివశంకర్ లోతేటి

కడప, సెప్టెంబర్,13 (రిపబ్లిక్ న్యూస్) :- సమాజంలో తెలుసుకోవాలనే తపన కలిగి మారుతున్న కాలమాన పరిస్థితులకు తగ్గట్టు తనను తాను మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నవారు జీవితంలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఉద్బోధించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల 75 వసంతాలు పూర్తి చేసుకొ న్న సందర్భంగా ప్లాటినం జూబ్లి ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ ప్లాటినం జూబ్లి ఉత్సవాలకు గుర్తుగా కళాశాల ద్వారం వద్ద ఏర్పాటు చేసిన 'పైలాన్' ను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, కడప శాసన సభ్యురాలు మాధవిరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టరు శివశంకర్ లో తేటి మాట్లాడుతూ మనం ఏ స్థాయిలో ఉన్నా మూలాలు మరచిపోకూడదనే విషయాన్ని ఈ కళాశాల అలుమ్ని గుర్తుచేస్తోందన్నారు. కళాశాల లోగోలోని ట్యాగ్లైన్' విద్యయా అమృత వర్షితే' అనే మాటలు ఆకట్టుకున్నాయని విద్యద్వారానే మనం ఏదైనా సాధించగలమని, విద్య అమృతం లాంటిదన్నారు. ప్రస్తుతం అందరూ ఇంజినీరింగు మెడికల్ కోర్సుల్లో చేరిపోతున్నారు మేము మాత్రమే డిగ్రీ చదువుతున్నామని మిమ్మల్ని మీరు తగ్గించుకోవద్దని..ఎంతో మంది ఐఎఎస్ లు, ఐపీఎస్ లు డిగ్రీతో వచ్చినవారేనని గుర్తుచేశారు. చదువుతున్న సబ్జెక్టుల్లో ఎంత స్థాయిలో అవగాహనపెంచుకుంటున్నాం, ఇది రేపటి పోటీ పరీక్షల్లో మనం రాణించే స్థాయిలో ఉందా లేదా అని సమీక్షించుకోవాలన్నారు. తెలుసుకోవాలనే తపన ఉండాలన్నారు. సృజనాత్మక ఆలోచనలు ఉన్నవారు గొప్ప స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి టీచరు మధ్య ఉన్న ఆదర్శనీయమైన సంబంధాన్ని గుర్తు చేస్తూ,కటోపనిషత్తు'లోని స్వామిదత్తుడు ఆయన కుమారుడు నచికేతుడు గురించి వివరించారు. యువత ఎప్పుడూ ఒక పని పూర్తవ్వగానే ఇంకోపనిలోకి ప్రవేశించడం, థామస్ అల్వా ఎడిసన్ బల్బ్ కనుగునే ప్రయోగంలో అనేక ప్రయత్నాలు తప్పినా మళ్లీ ప్రయత్నించి విజేతగా నిలవడం యువత గుర్తించి పట్టువదలని తత్వం అలవర్చు కోవాలన్నారు. ధర్మరాజు జీవితంలో ఆదర్శమైన సంగతులను సభదృష్టికి తెస్తూ అత్యంత వేగంగా ప్రయాణించే మనసుకు కళ్లెం వేసి మీరు చెప్పినట్లు వినేలా చేసుకోవాలని సూచించారు. మరీ ముఖ్యంగా విలువలతో జీవించడం అలవాటుగా చేసుకోవాలన్నారు. నేటి పరిస్థితుల్లో ఒకే అంశంపై సమగ్ర అవగాహన ఉన్నా జీవితంలోరాణించవచ్చన్నారు.కళాశాల పూర్వ విద్యార్థులు తాము చదివిన కళాశాల అభివృద్ధి కృషి చేయడం ప్రశంసనీయమని వారందరిని అభినందించారు.ఈ కళాశాల పూర్వపు విద్యార్థిని ప్రస్తుత కడప శాసన సభ్యురాలు మాధవిరెడ్డి మాట్లాడుతూ 1992 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఇక్కడ చదివానని ఇక్కడి జ్ఞాపకాలు నిత్యం నాతో ఉన్నాయన్నారు. సమాజ వ్యతిరేక విధానాలు అవలంభించే వారిపై తిరుగుబాటు చేసే నైజం ఆ రోజుల్లోనే నాలో మొదలైందన్నారు. విద్యార్థిగా ప్రతి పోటీలో భాగస్వామ్యం వహించి విజయం అందుకొన్నానన్నారు. విద్యార్థి దశలో విజేతగా ఉంటామా లేదా అనేది ముఖ్యం కాదని ప్రయత్నం ముఖ్యమని అదే విజయతీరాలను చేరుస్తుందని విద్యార్థులకు ఉద్బోధించారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. విద్యారంగం అభివృద్ధి కోసం వందకు రెండువందల శాతం పనిచేస్తానన్నారు. యువత పెడద్రోవ పట్టేందుకు ఏవైతే మార్గాలున్నాయో అవన్నీ బ్రేక్ చేసి సమాజానికి వినియోగమయ్యే నైపుణ్యతగల యువతను తయారు చేసేందుకు అవసరమైన విధానాలు అమలు చేస్తామన్నారు.




75 ఏళ్ల ఉత్సవాల నిర్వహణలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరూ అభినందనీయులని కితాబిచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డా. జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ 1948లో ఏర్పాటైన ఆర్ట్స్ కళాశాల నేటి వరకు ఎదిగిన క్రమాన్ని వివరించారు. రాష్ట్రంలో 170 డిగ్రీ కళాశాలలలో జాతీయ స్థాయి సంస్థలిచ్చే ర్యాంకుల్లోనూ, ఐఎఎస్, ఐపీఎస్,ఐఎఫ్ఎస్, జడ్జిలు, ఎందరో అధికారులను ప్రజాప్రతినిధులను అందించి మేటిగా తమ కళాశాల నిలిచిందన్నారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో 'తెలుగు భాష ప్రాశస్త్యం పై 'అవధాన సాహిత్యంలో సొగసులు' అనే అంశంపై ప్రముఖ అవధాని నరాల రామారెడ్డిప్రసంగించగా, తెలుగు భాష- ప్రాశస్త్యం' పై డా. సాయి ప్రసాద్ ప్రసంగించారు. తొలుత కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన గావించి, ప్రార్థన గీతం తో ప్రారంభించారు. తదనంతరం కాలేజి సావనీరు ఆవిష్కరించారు.చివరిగా సిల్వర్ జూబ్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య రాజశేఖర్ రెడ్డి, లయన్ చిన్నపరెడ్డి, ఆలుమ్ని పూర్వ విద్యార్థులు శాంతి స్వరూప్ బట్నాగర్ అవార్డీ ఆచార్య బి.ఎల్ఎస్ ప్రకాశరావు, మాజీ వీసీ ఆచార్య రహమతుల్లా, ఆచార్య చిన్నపరెడ్డి, డా. ఎన్. సత్యనారాయణ, పి. రామచంద్రన్, కందుల విద్యాసంస్థల అధిపతి కందుల రాజేశ్వరి, సజ్జల జనార్ధన్రెడ్డిలను ఘనంగా సత్కరించారు. కళాశాల ఆలుమ్ని కార్యదర్శి కె.శివరాం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఆలుమ్ని ప్రతినిధులు పాల్గొన్నారు.

# 17 నుంచి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి
### "స్వచ్ఛతా హీ సేవా" పై ఆర్డీవోలు,మండల అధికారులతో విసి నిర్వహించిన జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



కడప,సెప్టెంబర్ 13( రిపబ్లిక్ న్యూస్):: అక్టోబర్ 2 న 'స్వచ్ఛ భారత్ దివస్' నిర్వహించుకుంటున్న నేపథ్యంలో ఈ నెల 17 నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవా' పేరుతో కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సూచించారు. శు క్రవారం కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ నుంచిరెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తోపాటు..జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ,గ్రామపంచాయతీలలో "స్వచ్ఛతా హీ సేవా"కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం 15 రోజులపాటు జరగనున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు ఎలాంటి అలసత్వం లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై మానవహారాలు, స్వచ్ఛతా పరుగు,ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, మొదలగు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వకార్యాలయాలు,విద్యా సంస్థలు, బహిరంగ స్థలాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ పాటించి శ్రమదానం నిర్వహించి పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను, ప్రముఖులనుభాగస్వాములను చేస్తూ స్వచ్ఛతా హి సేవ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు. తాగునీటి వనరుల క్లోరినేషన్, ఉద్యాన వనాలు- పర్యాటక కేంద్రాల సుందరీకరణ తదితర పనులు చేపట్టాలనిఆదేశించారు. మిషన్ లైఫ్ క్యాంపెన్లో భాగంగా సేవ్ ఎనర్జీ, సేవ్ వాటర్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, ఆహార అలవాట్లు,ఆరోగ్యం, ఈ వేస్ట్ ల పై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు,చెత్త కుప్పలు, బోరు బావుల చుట్టుపక్కల మొదలగు ప్రదేశాల్లో మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. ఈ మెగా శుభ్రత డ్రైవ్ లు చాలా యాక్టివ్ గా నిర్వహించాలన్నారు. ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు, విస్తరణాధికారులు, సంబంధిత అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలన్నారు.సఫాయి మిత్రా సురక్ష కింద సఫాయి కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించడం, ఆరోగ్య సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున (ఏక్ పేడ్ మాకే నామ్ తల్లి పేరున) మొక్కలు నాటే కార్యక్రమం, శ్రమదానం ద్వారా చెరువులు,కుంటల కాలువల వద్ద వ్యర్థపదార్థాలు తొలగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద అన్ని మున్సిపాల్టీల్లో, అన్ని గ్రామ పంచాయతీల్లో శ్రమదానం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మెప్మా, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలను భాగస్వాములను చేసుకొని కార్యక్రమాలు ర్యాలీలునిర్వహించాలన్నారు.మండల పరిషత్ అధికారులు, పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను, ఇతర శాఖ అధికారులను సమన్వయ%శీ% చేసుకుంటూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.




ఈ సమావేశంలో డీపీవో ప్రభాకర్ రెడ్డి, డ్వామా పిడి విజయ్ కుమార్,సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి,డీఈఓ అనురాధ, సి.పి.ఓ వెంకట్రావ్,పశుసంవర్ధక శాఖ అధికారి శారద,మెప్మా పీడీ సురేష్ ,లీడ్ బ్యాంక్, జిల్లా మేనేజరు జనార్ధన్, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి "పోలీస్ గ్రీవెన్స్-డే"

### నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత
### -నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





నంద్యాల క్రైం, సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్) నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ "పోలీస్ గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ గారు కూలంకషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిస్కరిస్తామన్నారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకై పాటుపడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించడానికి గ్రీవెన్స్-డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నిత్యం ప్రజా





సేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాంమన్నారు. పోలీస్ సిబ్బంది వారి శాఖాపరమైన సమస్యలను పరిష్కరించుకొనేందుకు "పోలీస్ గ్రీవెన్స్-డే" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సీఐ విజయ భాస్కర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి



నంద్యాల క్రైం, సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్): ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన సంఘటన పాములపాడు మండలంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వేంపెంట ,బానకచర్ల గ్రామాల మధ్యన సుబ్బారెడ్డి పొలం సమీపంలో బానకచర్ల వైపు నుండి వెలుగోడు వైపుకు వెళుతున్న ట్రాక్టర్ బోల్తాపడడంతో వేంపేట గ్రామానికి చెందిన స్థానికులు ఆత్మకూరు వైపు వెళ్తుండగా ప్రమాద సంఘటన దగ్గర తక్షణమే డ్రైవర్ కు నీళ్లు తాపి 108 కి ఫోన్ చేశారు. అయినప్పటికిని కొద్ది క్షణాల్లోనే అతను మరణించాడు. మృతుడు వెలుగోడు మండలం మోత్కూరు గ్రామానికి చెందిన ఆదాం ఇతని వయస్సు దాదాపుగా (45) అతనికి భార్య కూతురు కుమారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.



# విద్యార్థులకు గణిత విజ్ఞానమేళ, సాహితీ సంస్కృతి పై కార్యక్రమం



**నంద్యాల సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్):** విద్యా భారతి ఆధ్వర్యం లో దేశ వ్యాప్తం గా 23 వేల పాఠశాలలు నిర్వహించబడుచున్నవి. శ్రీ సరస్వతీ విద్యా పీఠం – అనంతపురం సమితి కేంద్రం గా కర్నూలు, కడప, సత్య సాయి ,తిరుపతి,అన్నమయ్య మరియు అనంతపురం జిల్లాలలో 60 పాఠశాలలు నడపబడుచున్నాయని అనంతపురం సమితి అధ్యక్షులు డా.రామకృష్ణా రెడ్డి తెలియచేశారు.

శ్రీ శారదా విద్యా పీఠం ఉన్నత పాఠశాల కేంద్రం గా సమితి స్థాయి గణిత విజ్ఞాన మేళా మరియు సంస్కృతీ మహోత్సవం కార్యక్రమం విద్యార్థులలో ప్రతిభ ను వెలికి తీయడానికి 14,15, శనివారం ఆదివారం రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని పాఠశాల అధ్యక్షులు డా.గెలివి సహదేవుడు తెలియజేశారు.

విద్యార్థులలో సృజనాత్మకత శక్తి ని వెలికి తీయడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా వ్యాప్తంగా మేధావులు ప్రతిభావంతులు ప్రతి ఒక్కరు ఈ విజ్ఞాన మేళలో పాల్గొంటారని డా.ఉదయ శంకర్ తెలియచేశారు.విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని గణిత పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి , ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కార్యదర్శి కె.హిమనాథ్ తెలియచేశారు.

ఈ కార్యక్రమం లో పాఠశాల కార్యదర్శి చెన్నకేశవులు , ప్రధానాచార్యులు వెంకట కృష్ణయ్య గారు, కోశాధికారి ముటాల నాగరాజు , ప్రబంధ కారిణి సభ్యులు సందీప్ , రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా లో ఘోర విషాదం

## లారీ బస్సు ఢీకొని ఏడుగురు మృతి



**పూతలపట్టు సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** రెండు లారీల మధ్య బస్సు ప్రమాదాన్ని గురి కావడంతో పలువురు మృతి, తీవ్ర గాయాలు..

బెంగళూరు నుంచి వస్తున్న అలిపిరి డిపో బస్సు మొగిలి ఘాటు వద్ద తీవ్ర ప్రమాదం

కమ్మిల రోడ్డుతో వెళ్తున్న ముందు లారీ, వెనుక బస్సు, ఆ తర్వాత లారీ చిత్తూరు వైపుగా ప్రయాణం..!

వెనుక నుంచి లారీ వేగంగా బస్సును ఢీకొనడంతో కమ్మిల లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.. బస్సులో ఉన్న వారికి తీవ్ర ప్రమాదం, పక్కకు ఎగిరిపడ్డ లారీలోని ట్రాలీ , కమ్మిలు

హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు , 108 సిబ్బంది ..!

వేగ వంతంగా సహాయక చర్యలు బంగారుపాలెం, పలమనేరు హాస్పిటల్ కు క్షతగాత్రులు తరలింపు..

ఇప్పటివరకు ఏడు మంది మృతి 30 మందికి పైగా గాయాలు అయినట్లుగా పోలీసుల సమాచారం. మృతుల సంఖ్య ఇంకా పెరుగ వచ్చునని ప్రభుత్వాసుపత్రి వర్గాలు తెలిపారు



# రహదారులకు మోక్షం.. మరమ్మతులకు రూ.476 కోట్లు విడుదల

**అమరావతి :** రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వర్షాలు.. రహదారులను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేశాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. ఇవాళ రోడ్లు, భవనాల శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం భారీ మొత్తంలో నిధులు విడుదల చేసింది. ప్రధాన రహదారుల మరమ్మతులకుగానూ రూ. 186కోట్లు విడుదలయ్యాయి.

గుంతలు పూడ్చే పనులకు ప్రభుత్వం మరో రూ. 290 కోట్లు విడుదల చేసింది. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. వెంటనే టెండర్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఆర్వోబీల పూర్తికి భూసేకరణకు కూడా నిధులు విడుదలయ్యాయి. రూ. 65 వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను విజయవంతం చేయండి

## క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, సెప్టెంబర్ 13, రిపబ్లిక్ న్యూస్ ::**

ఈనెల 17 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం, పిజిఆర్ఎస్, డివార్మింగ్ డే తదితర అజెండా అంశాలపై ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 17 నుండి అక్టోబర్ 1 తేదీ వరకు 15 రోజులపాటు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల ఉద్యోగస్తులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసి పాల్గొనేలా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారము స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు జరగాలన్నారు. పారిశుధ్య కార్మికులచే దేవాలయాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, పర్యాటక ప్రదేశాలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పారిశుద్ధ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా 74 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఆరోగ్య భీమా కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో డయేరియా కేసులు నమోదు కాకుండా ఎప్పటికప్పుడు ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు శుభ్రపరచడంతో పాటు క్లోరినేట్ చేసిన సురక్షిత మంచినీటినే సరఫరా చేయాలని సంబందిత అధికారులను సూచించారు. ఇ-క్లీనింగ్ లో భాగంగా మొబైల్ డేటా తో పాటు చెడిపోయిన సెల్ ఫోన్స్ ,టీవీలు, ల్యాప్టాప్ లు, కంప్యూటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటిని ఈ వేస్ట్ కింద క్లియర్ చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులకు సానిటేషన్ పరికరాలు, వస్తువులతో పాటు గ్లౌజులు, మాస్క్ లు తదితర సురక్షిత వస్తువులను గ్రామ పంచాయితీలలోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొనుగోలు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ నందు స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రతిరోజు పిజిఆర్ఎస్ లాగిన్ అయి ఉన్న సమస్యలను పరిశీలించి, అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులతో మాట్లాడకుండా అతనికి తెలియకుండా సమస్యను క్లోజ్ చేయరాదన్నారు. అర్జీలను ఆడిట్ చేసేందుకు కలెక్టరేట్ నందు ప్రత్యేకంగా ఆడిటింగ్ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. అర్జీలకు సరైన సమాధానం ఇవ్వని అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా రీఓపెన్ కాకుండా అర్జీదారులతో మాట్లాడి వారికి సరైన సమాధానాలు తెలియజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా 1- 18 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లను మింగించాలన్నారు. ఈ నెల 17న మిస్సయిన వాళ్లకు ప్రతికంగా ఈనెల 25వ తేదీన ఇవ్వాలన్నారు. మధ్యాహ్న




భోజనం తర్వాత పిల్లలకు టాబ్లెట్లు ఇచ్చి సంబంధిత మెడికల్ బృందాలు అక్కడే ఉండి పిల్లలను పరిశీలించాలన్నారు. జిల్లాలో లక్ష కుటుంబాలకు వంద రోజుల పని దినాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతికి సంబంధించి హౌసింగ్ మ్యాన్డేట్స్ కల్పిస్తే వేతన రేట్ పెరిగి జిల్లాకు అదనపు మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అన్ని పారామీటర్లలో జీరో శాతం ప్రగతి కనబడుతుందని రాష్ట్రంలో నంద్యాల జిల్లా దిగివ స్థానంలో ఉందన్నారు. చివరి క్వార్టర్లో అంగన్వాడీలు, ఆరోగ్య కర్తల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే నాలుగు మాతృ మరణాలు సంభవించాయన్నారు. పెండింగ్ లో ఉన్న 60 వేల ఎకరాల ఈ పంట, రెండు లక్షల రైతుల ఈ కేవైసీ పూర్తి చేసేందుకు ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు, తాసిల్దారులు, వీఆర్వోలు, ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మంజులవాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద శాపానికి కేంద్రం సత్వర సాయమే వరం!

నింగిని, నేలను ఏకం చేస్తూ కురిసిన వర్షాలకు వచ్చిన వరదలతో ఆంధ్రప్రదేశ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. జనం జీవితాలు తలకిందులయ్యాయి. వరదల విధ్వంస తీవ్రత మాటలకు అందనిది. నీట మునిగిన ఇళ్లూ, పొలాలను తలచుకుంటేనే బాధితుల గుండెలవిసిపోతున్నాయి. బుడమేరు వరద ప్రభావం ప్రధానంగా విజయవాడ నగరంపైనే ఉంది. పది రోజులపాటు ముంపునీటిలోనే చాలా కాలనీలు తేలియాడాయి. సింగ్‌నగర్, కృష్ణా హోటల్ సెంటర్, వాంబే కాలనీ, న్యూ రాజరాజేశ్వరిపేట, పాయకాపురం, ప్రశాంతినగర్, సుందరయ్యనగర్, కండ్రిక, రాజీవ్‌నగర్, జక్కంపూడి కాలనీ, అంబాపురం తదితర ప్రాంతవాసులు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. వారి ఇళ్లు, బిల్డింగ్‌లు పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతినడంతో పాటు కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు, చిన్నాచితకా ఉద్యోగ, వ్యాపారాలతో బతుకు బండిని నెట్టుకొచ్చే మధ్యతరగతి ప్రజలు, చిన్న సన్నకారు రైతులు దారుణంగా దెబ్బతిన్నారు. ఇళ్లలో సామాగ్రి పూర్తిగా నాశనమైంది. దుస్తుల నుంచి గృహోపకరణాల వరకు నీట మునిగిపోయాయి. వంట సామాన్లు, గ్యాస్ స్టౌవ్‌లు నీటితో నిండిపోయాయి.

పిల్లల పుస్తకాలు, సర్టిఫికెట్లు వరదపాలయ్యాయి. ద్విచక్ర వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. కొన్ని బురదలో కూరుకుపోయాయి. ఒక్కో ఇంటికి కనీసం లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు ఆర్థిక నష్టం జరిగినట్లు సమాచారం. వరదలతో చిన్న పరిశ్రమలు చితికిపోయాయి. యంత్రాలు నీట మునిగి దెబ్బతిన్నాయి. ముంపు ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలపై చాలా మంది ఆధారపడి జీవిస్తున్నారు. దీనివల్ల యజమానులకు ఆర్థిక నష్టంతో పాటు కూలీల జీవనోపాధికి గండి పడింది. సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో దుకాణాలు, ఫ్యాన్సీ షాపులు నడుపుకునే వారికీ నష్టం వాటిల్లింది. వారి దుకాణాలను వరద నీరు ముంచెత్తడంతో విలువైన సరుకులు నీటమునిగాయి. ఏపీలో వరదనష్టాన్ని అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాన్ని పంపించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తికి కేంద్రం వేగంగా స్పందించింది. రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం జనం కడగండ్లను ప్రత్యక్షంగా పరిశీలించింది. మళ్లీ రెండు రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి నష్టం అంచనా వెయ్యడానికి మరోసారి రాష్ట్రానికి వచ్చింది. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, పార్టీలు, వ్యక్తులు, మానవతావాదులు వరద ప్రాంత ప్రజలకు సహాయ చర్యలు చేపడుతున్నారు. వేల కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. కాబట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు, నివేదికల పేరిట ఆలస్యం చెయ్యకుండా సత్వరం ఆర్థిక సాయం అందిస్తే వరద బాధితులకు వరం అవుతుంది. విజయవాడలో అనేక ప్రాంతాల్లో నిలిచిన వరద నీటికి లక్షలాది మంది నిర్వాసితులు కాగా, అపార నష్టం వాటిల్లింది. రోడ్లు, మౌలిక సదుపాయాలూ దెబ్బతిన్నాయి. పంటల నష్టం జరిగి రైతులు నిండా మునిగిపోయారు. దెబ్బతిన్న మౌలిక వసతుల్ని బాగు చెయ్యడం, చిట్టచివరి వ్యక్తికి కూడా సాయం అందేలా చూడడం, జన జీవనం, ఉపాధి కార్యక్రమాలు తిరిగి మామూలు పరిస్థితికి వచ్చే లా తోడ్పాటు అందించాలి.



వీటన్నిటికీ నిధులు అవసరం. కాబట్టి కేంద్రం సత్వర్వం సాయం అందించాల్సి ఉంది. విపత్తు తీవ్రత దృష్ట్యా దీనిని జాతీయ విప త్తుగా ప్రకటించాలి. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రం ఎదుర్కొంటున్న అతి పెద్ద విపత్తు ఇదే. వరద సహాయం అందించడంపై కేంద్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలి. కేంద్ర మంత్రులు, బృందాలు పర్యటించినా ఇప్పటివరకు తక్షణ సహాయం ప్రకటించలేదు. గత పది రోజులుగా వరద ప్రాంతాల్లో ప్రజలు నరకయాతన పడు తున్నారు. తక్షణ సహాయంతో పాటు వరద ముంపు నుంచి శాశ్వత నివారణ చర్యలపై కేంద్రప్రభుత్వం దృష్టి పెట్టాలి. ప్రజల ఆవేదనను అర్థం చేసుకొని కేంద్రం వేగంగా ఆర్థిక సహాయం అందిం చాలి. వరద బాధితుల సమస్యలు పరిష్క రించాలి. దెబ్బతిన్న వాహనాలకు ఇన్సూరెన్స్ చెల్లింపు విష యంపై స్పష్టమైన ఆదేశాలివ్వాలి.

పెట్టుబడులను కోల్పోయిన రైతులకు ఉదా రంగా సాయం చెయ్యడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. అరకొర నిధులు విడుదల చేసి చేతులు దులుపు కోకుండా, కేంద్ర ప్రభుత్వం మానవీయంగా వ్యవహరించాలి. నిబంధ నలతో ముడిపెట్టకుండా సత్వరం నిధులు విడుదల చేస్తే ప్రకృతి వైపరీత్యాలకు తల్లడిల్లుతున్న రాష్ట్రాలు త్వరితగతిన కోలుకుంటాయి.

# భక్తులకు శాశ్వత తాగునీటి సౌకర్యం

## మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం, సెప్టెంబరు 13:** భక్తులకు శాశ్వత తాగునీటి సౌకర్యానికి ఉద్దేశించిన మినరల్ వాటర్ ప్లాంటును పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు గురువారం ప్రారంభించారు. రూ.50 లక్షలతో వంద గదుల సముదాయం, అన్నపూర్ణ, బృందావనం గెస్టు హౌస్ వద్ద ఏర్పాటు చేసిన మూడు కేంద్రాలను పీఠాధిపతి ప్రారంభించారు. దివీస్ ల్యాబొరేటరీస్ ఆర్వో ప్లాంట్ల నగేష్ అండ్ శ్రీనివాసులు దాతల ఆధ్వర్యంలో పూజలు చేసి శుద్ధజలాన్ని భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ మంత్రాలయంలో భక్తులకు శాశ్వత పరిష్కారంగా తాగునీటిని ఏర్పాటు చేశామన్నారు. దాతలకు శేష





వస్త్రం, ఫలపుష్ప మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. ఈ ప్రారంభోత్సవంలో ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, శ్రీపతాచార్, ఈఈ సురేష్ కోనాపూర్, సుజీంద్రాచార్, గౌతమాచార్, ఆనందతీర్థాచార్, ఏఈ బద్రినాథ్, ద్వారపాలక అనంతస్వామి, ప్రకాషాచార్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసుల బిగ్ షాక్

**హైదరాబాద్:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో సవాళ్లు, ప్రతిసవాళ్లకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు ఝలక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేవారు. 132, 351 (3) బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు నమోదు చేశారు.

కాగా గత రెండు రోజులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య జెండా జగడం జరుగుతోంది. పార్టీ ఫిరాయింపుల అంశంపై ఇద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. గాంధీ ఇంటికెళ్లి బీఆర్ఎస్ జెండా ఎగరేస్తానని కౌశిక్ శపథం చేశారు. అయితే ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అయితే అనూహ్య రీతిలో పాడి కౌశిక్ రెడ్డి విల్లాకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లడం రచ్చకు దారితీసింది. టమాటాలు, కోడిగుడ్లతో దాడి చేశారు. కిటికీలు, కుండీలు ధ్వంసం చేశారు. ప్రతిగా బీఆర్ఎస్ కార్యకర్తలు చెప్పులు విసిరారు. దీంతో గురువారం దాదాపు గంటన్నరపాటు అక్కడి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. గాంధీని పోలీసులు అరెస్టు చేసి ఆ తర్వాత విడుదల చేశారు. ఆ తర్వాత సైబరాబాద్ కమిషనరేట్‌కు హరీశ్, కౌశిక్ తరలించారు.




# వరద బాధితుల ధన్యవాదాల తీరును మా జీవితాల్లో మరిచిపోలేం

**విజయవాడ, సెప్టెంబర్ 13:** వరద ప్రాంతాలలో సర్వీస్ అందించిన అగ్నిమాపక సిబ్బందిని ఫైర్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఫైర్ డీజీ మాట్లాడుతూ.. బుడమేరు ప్రవాహంలో 32 వార్డులు పది రోజుల పాటు ఉన్నాయన్నారు. ఇంతటి విపత్తు రావడం తమకు తెలిసి ఇదే తొలిసారన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను రిస్క్యూ చేసి బయటకు తీసుకు వచ్చామని తెలిపారు.

వృద్ధులు, పిల్లలు, మహిళలను ఆస్పత్రికి తరలించడంలో అగ్నిమాపక సిబ్బంది బాగా పని చేశారని కొనియాడారు. లక్షా 25వేల మందికి అవసరమైన మందులు, భోజనం అందించామన్నారు. 13వేల మందిని వరదల నుంచి బయటకు తీసుకువచ్చామన్నారు. వరద వెళ్లిన అనంతరం బురదను పూర్తిగా శుభ్రం చేసేలా పని చేశామని తెలిపారు. తమ పని తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రత్యేకంగా అభినందించారన్నారు.

ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సీఎం సహాయ, సహకారాలు అందించారన్నారు. ప్రణాళిక బద్దంగా వెళ్లి ప్రతిరోజూ ఎనిమిది వేల ఇళ్లను శుభ్రం చేశామని తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు గండ్లు పూడ్చటంలో ఆయన చేసిన కృషిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. "వరద బాధితులందరూ మా సర్వీస్‌ను చూసి మాకు ధన్యవాదాలు తెలిపిన తీరు మా జీవితాల్లో మరచిపోలేం" అని ఫైర్ డీజీ ప్రతాప్ వెల్లడించారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com